
## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం



5 లో


# మనం



కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు



ఆదివారం | 15| మార్చి | 2026 | పేజీలు: 8




- నాణ్యతతో ఇళ్ల నిర్మాణం
- గృహ ప్రవేశాలకు జక్కంపూడిలో 2,256 ఇళ్లు రెడీ
- సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం
- 5 లక్షల లీటర్ల ఎలివేటెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

# ఉగాదికి టిడ్కో ఇళ్ళకి తోరణం!



4 లో

-విజయవాడ, మనంబ్యూరో

## వంట గ్యాస్ బ్లాక్ చేస్తే కఠిన చర్యలు

- వంట గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ
- ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు
- కలెక్టరేట్ లో 9154970454తో కంట్రోల్ రూం
- ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



3 లో

-విజయవాడ, మనంప్రతినిధి

## మనం..జనం



# జగనన్న కాలనీలో...
# కనీస మౌలిక సదుపాయాల కరువు



- నీటి కోసం ఆ ప్రాంత వాసుల ఇక్కట్లు
- సమస్యలను నేతలతో కలిసి పరిశీలించిన తన్నీరు, ఇంటూరి

జగ్గయ్యపేట, మార్చి 14 (మనం న్యూస్)ః జగ్గయ్యపేట పట్టణం, బలుసుపాడు రోడ్డు, జగనన్న లేఅవుట్ -2 లో సరైన మౌలిక సదుపాయాలు లేవని నీటి కోసం తాము అనేక ఇబ్బందులు పడుతున్నామంటూ ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. విషయాన్ని తెలుసుకొని శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), పట్టణపార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ స్థానిక నాయకులు కలిసి పర్యటించి అక్కడ ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించి వివరాలను వారి నుంచి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు తాము ఎదుర్కొంటున్న అనేక సమస్యలను నేతల దృష్టికి తీసుకొని వచ్చారు.

## ప్రధాన సమస్యలు :

నీటి సమస్యసుమారుగా 400 పైగా ఇల్లు నివాసం ఉంటున్న ప్రజలకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు, నీటి కోసం ఆనాడు వైసిపి ప్రభుత్వం లో పాలేరు ద్వారా మోటర్ తో నీటి సదుపాయాన్ని కల్పించడం జరిగింది. కానీ క్రమేపి అది అగంతులకు, దొంగలకు వైర్లు కట్ చేయడం మరియు ఇప్పుడు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పాలేరులో నీటి పారుదల లేకపోవడంతో దుర్వాసన వస్తున్నాయి.ప్రజలు నీటి సమస్య పరిష్కారంగా ఒక బోరు వేపించవలసిందిగా కోరారు.వీధి దీపాలు సమస్య రెండో సమస్య జగనన్న లేఅవుట్లో వీధి దీపాలు వెలగట్లేదు, రాత్రుల సమయంలో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు, వీధి దీపాలు త్వరితగతన అమర్చాలని తెలిపారు.రేషన్ సమస్యరేషన్ షాప్ ఏర్పాటు చేయాలి. కాలనీవాసులు రేషన్ తీసుకోవాలంటే మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జగ్గయ్యపేట పట్టణానికి వెళ్లి తీసుకోవాల్సి వస్తుంది, దీనితో వృద్ధులు ఆడవాళ్లు ఇబ్బంది పడుతున్నారు, దీనికి పరిష్కారంగా కాలనీలో ఒక రేషన్ షాప్ ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు అందజేయాలని కోరారు.అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మాటలకే పరిమితం తప్ప ప్రజల సమస్యలు చెప్పిన పరిష్కారం కావడంలేదు అని అన్నారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని కోరారు.జగ్గయ్యపేట మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అయిందని మీరే అన్నారు కానీ ఇక్కడ కాలనీవాసులు చూస్తుంటే ఎక్కడో 50 సంవత్సరాల క్రితం మారుమూల గ్రామంలో ఉన్నట్టుగా నీటి కోసం పాలేరు కు పోయి బకెట్ బిందెలతో తీసుకొని రావాల్సిన పరిస్థితి. ఎక్కడ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, నేతలు మాట్లాడుతూఈ నీటి సమస్య, విద్యుత్ దీపాలు, రేషన్ సమస్యలు అన్ని వారం లోపల పరిష్కరించకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శి పెంటి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి, పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, సీనియర్ నాయకులు లాహోరి బద్దు నాయక్, స్థానిక నాయకులు జక్కులూరి సురేష్, ఆనందరావు, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి ప్రభువు, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు అన్నెపాక మురళి, వార్డు అధ్యక్షులు గుంజ రోశయ్య, మన్నె అప్పారావు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఉసా సురేష్, జిల్లా పంచాయతీరాజ్ కార్యదర్శి శీలం మంగారావు, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు షేక్ దూదాబి, మండల యువజన యువజన అధ్యక్షులు కీసర లోకేష్, షేక్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సుందర్ రావుకు న్యాయవాదుల ఘన సన్మానం



జగ్గయ్యపేట మార్చి 14 మనం న్యూస్ః జగ్గయ్యపేట కోర్టుకు పెనుగంచిప్రోలు సివిల్ జూరిస్డ్ క్షన్ మంజూరుకు అవిరళ కృషిచేసిన భార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావును పలువురు న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ షుమారు 50 సంవత్సరాల ఆశను నిజం చేసిన వారి ఘనతను కొనియాడారు.

# సూపర్ సిక్స్ హామీలు నేరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే



- మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి

మంగళగిరి,మార్చి,14,(మనం న్యూస్)ః కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ హామీలను సూపర్ ఫాస్ట్ గా అమలు చేశామని, ఎన్నికల హామీలను 95శాతం అమలు చేసి ప్రజా ప్రభుత్వమని నిరూపించుకున్నామని మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం అమె మాట్లాడుతూ మూడు రాజధానులు పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వ్యక్తి జగన్ అని, నాసిరకం లిక్కర్ తో వేల కుటుంబాల్లో చీకటిని నింపిన చరిత్ర వైసీపీ పార్టీదే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20నెలల్లోనే ఎన్నికల హామీల్లో దాదాపుగా 95 శాతం అమలు చేసి చరిత్ర సృష్టించామని ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ ఫాస్ట్ గా అమలు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చామని తెలిపారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసి ఏపీని ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు సిఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నారా లోకేశ్ ఆలోచనలో వేగంతో నేడు రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో చాలా కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయని పేర్కొన్నారు. ఒక్క విశాఖ సీఐఐ సమ్మిట్ లోనే రూ.13లక్షల కోట్లపైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన మాట ప్రకారం 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు.

# క్రిస్టియన్‌పేటలో పర్యటించిన ఎమ్మెల్యే



జగ్గయ్యపేట, మార్చి 14 మనం న్యూస్ః ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట పట్టణంలోని 25వ వార్డు క్రిస్టియన్పేట ప్రాంతంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం , మున్సిపల్ కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, అవసరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్ల పరిస్థితి, పారిశుద్ధ్యంపై ఎమ్మెల్యే రాజగోపాల్ కి వివరించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై మరియు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పింఛన్లను ప్రతి నెల సమయానికి పంపిణీ చేయడం, పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పట్టణంలో తాగునీటి సరఫరాను మెరుగుపరచడం, డ్రైనేజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అమృత్ 2.0 వంటి పథకాల ద్వారా నీటి సరఫరా మరియు ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ మార్గదర్శకత్వంలో జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కర్ల శాంత కుమారి జోజి, ఇర్రి నరసింహారావు, మల్లెల కొండయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, గోగుల సీతారాములు, గుంటూరు సోములు, పేరం సైదేశ్వరరావు, దువ్వల రామకృష్ణ,తాటి రామారావు, కాకాని అశోక్, కొలుకులపల్లి యువరాజ్, పెయింటర్ కోటి, పణితి ఆనంద్ మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పలు వేడుకలలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జి తన్నీరు



జగ్గయ్యపేట మార్చి 14 మనం న్యూస్ః జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం పోలంపల్లిగ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి శ్రీ గంగానమ్మ తల్లి పోతురాజు మొసలి వాహనం ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. వారితోపాటు గ్రామ సర్పంచ్ మాడుగుల లజర్, గ్రామ పార్టీ అధ్యక్షులు తమ్మినేని ప్రదీప్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి శీలం మంగారావు, మండల విద్యార్థి, సోషల్ మీడియా, బీసీ అనుబంధ విభాగాల అధ్యక్షులు అధ్యక్షులు పల్లెబోయిన ఉమారావు బరిగెల వినోద్, రాగం కోటయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన మొక్కల్ల చిన్న బిక్షాలు, జమునల కుమార్తె శ్రీలక్ష్మి వివాహ వేడుకలకు హాజరైన తన్నీరు నాగేశ్వరరావు నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో ఉపాధ్యాయులు చిత్రాల వెంకటేశ్వర్లు శ్రీదేవి లా నూతన గృహప్రవేశం మహోత్సవంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు వారి సతీమణి తన్నీరు సుధారాణిలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# నగరంలో సావిత్రి శారీస్ షోరూం ప్రారంభం




- **అనేక రకాల శారీస్ ఒకే చోట లభించడం శుభపరిణామం**
- **డిసిపి సరిత**

**గాంధీనగర్, మార్చి14 మనం న్యూస్ :** బెంజ్ సర్కిల్ సమీపంలోని హెచ్డిఎఫ్సి బ్యాంక్ సమీపంలో నూతనంగా సావిత్రి శారీస్ షో రూమ్ ను ఏర్పాటు చేశారు. డీసీపీ సరిత ముఖ్య అతిథిగా విచ్చేసి షోరూం ను లాంఛనంగా ప్రారంభించారు అనంతరం షోరూం లో ఏర్పాటు చేసిన వివిధ రకాల శారీస్ ను పరిశీలించారు.వాటి తయారీ వివరాలు,ధరల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హైద్రాబాద్ లో సావిత్రి శారీస్ కు ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అన్నారు. ఎంతో మంది కస్టమర్ల ఆదరాభిమానాలతో దినదినాభివృద్ధి చెందుతోందని తెలిపారు. నేటితరం మహిళలు, యువతులు అత్యాధునిక డిజైన్స్ కోరుకుంటున్నారని వారి అభిరుచులకనుగునంగా శారీస్ ఒకే చోటఅందుబాటులో ఉంచటం శుభపరిణామమని అన్నారు. అనంతరం షోరూం నిర్వాహకులు దామర్ల శివప్రసాద్, దామర్ల శార్వాణి మాట్లాడుతూ హైదరాబాద్ లోని కస్టమర్లకు వినూత్న డిజైన్స్ తో కూడిన శారీస్ అందిస్తున్నామని విజయవాడ నుంచి అధిక సంఖ్యలో కస్టమర్లు తమ షోరూం కు విచ్చేసి శారీస్ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. హైద్రాబాద్ కు తమకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నామని చెప్పారు.తామే నేతన్నలు దగ్గర శారీస్ డిజైన్ చేస్తామని, మరికొన్ని ఆర్డర్ ద్వారా శారీస్ తీసుకువస్తామని వివరించారు. తమ వద్ద 500 నుంచి లక్ష రూపాయలు విలువ చేసే కాటన్ శారీస్ తో పాటు డిజైనర్ శారీస్, పట్టు శారీస్ లభిస్తాయని చెప్పారు. నేటితరం మహిళలు యువతులు వారి అభిరుచులకనుగుణంగా అన్ని రకాల శారీస్ అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. విజయవాడ నగర ప్రజలు ఒక్కసారి తమ షోరూమ్ ను సందర్శించాలని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శారీస్ ను తిలకించాలని వారు కోరారు. తదనంతరం ప్రముఖ మహిళలు రమ రవి, జయ మాట్లాడుతూ తాము సావిత్రి శారీస్ లోనే నిత్యం చీరలు కొనుగోలు చేస్తుంటున్నట్లు తెలిపారు. వివిధ రకాల డిజైన్స్ తో కూడిన శారీస్ సావిత్రి షోరూంలో అందుబాటులో ఉంటాయని విజయవాడ నగరంలో కూడా షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే జనసేన లక్ష్యం

**నాయకులు బండారుపల్లి, నాయిని**



**కంచికచర్ల,మార్చి 14( మనం న్యూస్ ):** అన్ని వర్గాల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యమని జనసేన పార్టీ సీనియర్ నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు నాయిని సతీష్ చెప్పారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని కంచికచర్లలోని నెహ్రూ సెంటర్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. జనసేన జెండాను బండారుపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, నాయిని సతీష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని ఏర్పాటు చేసారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నిబద్దతతో జనసేన పార్టీని నడుపుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ రాక్షస పాలనకు వ్యతిరేకంగా ఐదు సంవత్సరాలపాటు పోరాటం చేసి రాక్షస పాలనకు చరమగీతం పాడారని చెప్పారు. జనసేన కార్యకర్తలు, వీరమహిళలు నాయకులు కలిసి పార్టీని గ్రామస్థాయిలో పటిష్టపరచాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు, తోట ఓంకార్. పుప్పాల వేణు. దేవిరెడ్డి అజయ్ బాబు, కాళేశ్వరావు, పెద్దినీడి హరిబాబు,వనపర్తి పద్మారావు, కొటారు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సిటీ ఏసీ బస్సుల్లో ఇక స్వచ్ఛమైన గాలి!

**ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ బస్సు సేవలు ప్రారంభం**



**విజయవాడ, మార్చి 14 (మనం ప్రతినిధి):** ఏసీ బస్సుల్లో ఎక్కితే, గాలి నాణ్యత తగ్గి, ఊపిరి ఆడక... చాలా మంది ప్రయాణీకులు, ముఖ్యంగా పెద్దవయసు వారు ఇబ్బంది పడతారు. ఇకపై అలాంటి అసౌకర్యం కలగకుండా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పాటించే పద్ధతిని దేశంలోనే తొలిసారిగా విజయవాడలో ప్రారంభించారు. భారతదేశంలో అగ్రగామి ఇంటర్సిటీ మొబిలిటీ బ్రాండ్ అయిన ఇంట్రసిటీ స్మార్ట్బస్ సంస్థ, ప్రయాణికుల ఆరోగ్యం సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశంలోనే తొలి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఇంటర్సిటీ బస్సు సేవలను విజయవాడలో ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని విజయవాడ ట్రాఫిక్ విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ షేరీన్ బేగం, ఐపీఎస్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షేరీన్ బేగం మాట్లాడుతూ, విజయవాడ-బెంగళూరు కారిడార్లలో భారతదేశంలోనే మొట్టమొదటి స్మార్ట్ బస్ ఎక్యూఐ సేవలను ప్రారంభించడం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రయాణికుల ఆరోగ్యం దృష్ట్యా బస్సు లోపలి గాలి నాణ్యతను మెరుగుపరచడం ఈ సేవల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇంట్రసిటీ సంస్థ నిర్వహించిన అంతర్గత అధ్యయనాల ప్రకారం, ఇంటర్సిటీ బస్సుల కేబిన్లో గాలి కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ప్రమాణాల కంటే రెండు నుంచి మూడు రెట్లు అధికంగా ఉండే అవకాశం ఉందని వెల్లడైంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎక్యూఐ సాంకేతికతను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సేవల పైలట్ పరీక్షల సమయంలో ప్రయాణంలో పీఎం 2.5 స్థాయిలను సుమారు 40 యూజీ/ఎంక వద్ద, అంటే ప్రయాణ సమయమంతా 90 శాతం కంటే ఎక్కువ కాలం నియంత్రణలో ఉంచగలిగినట్లు సంస్థ వెల్లడించింది. ఇది దేశంలోని అనేక ప్రధాన నగరాల్లోని బాహ్య గాలి నాణ్యత కంటే గణనీయంగా శుభ్రమైనదని పేర్కొన్నారు. విజయవాడ-బెంగళూరు మార్గాల్లో ప్రయాణించే ప్రయాణికులు ఇంట్రసిటీ యాప్ లేదా వెబ్సైట్లో స్మార్ట్ బస్ ఎక్యూఐ ట్యాగ్ ద్వారా ఈ ప్రత్యేక బస్సులను బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రయాణ సమయంలో బస్సులోపల నిజ-సమయ ఎక్యూఐ, పీఎం2.5 రీడింగ్లు బస్సులోని డిస్ప్లే స్క్రీన్లలో అలాగే మొబైల్ యాప్లో కూడా చూపబడతాయని తెలిపారు. ఇంట్రసిటీ స్మార్ట్బస్ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ మనీష్ రాఠీ మాట్లాడుతూ, విజయవాడ ఒక కీలక ఇంటర్సిటీ ప్రయాణ కేంద్రంగా ఉన్నందున ఇక్కడ నుంచి బెంగళూరు వంటి దీర్ఘదూర మార్గాలకు భారీ డిమాండ్ ఉందన్నారు. స్మార్ట్ బస్ ఎక్యూఐ సేవల ద్వారా ప్రయాణికులు సుదూర ప్రయాణాల్లో కూడా శుభ్రమైన, సురక్షితమైన గాలిని పీల్చుకునే అవకాశం కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమం భాగంగా ఇంట్రసిటీ సంస్థ ప్రత్యేకంగా స్మార్ట్ బస్ ఎక్యూఐ మైక్రోసైట్ను కూడా ప్రారంభించింది.




# వంట గ్యాస్ బ్లాక్ చేస్తే కఠిన చర్యలు



- వంట గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ
- ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు
- కలెక్టరేట్ లో 9154970454తో కంట్రోల్ రూం
- ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

**విజయవాడ, మార్చి, 14,మనం ప్రతినిధిః** జిల్లాలో వంట గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని.. ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. శనివారం జేసీ ఇలక్కియ అధికారులతో కలిసి విజయవాడ ఆటోనగర్లోని మాధవ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని, హెచ్పీ గ్యాస్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ నిల్వలు అవసరం మేరకు ఉన్నాయని, సరఫరా వ్యవస్థను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు గ్యాస్ కొరతపై ఎలాంటి అపోహలకు లోనుకావద్దని, సాధారణ విధంగానే గ్యాస్ సరఫరా కొనసాగుతోందని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు కూడా వినియోగదారులకు నిర్దేశ సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంట గ్యాస్ సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను సంప్రదించవచ్చని తెలిపారు. ఇందుకోసం 9154970454 ఫోన్ నంబర్తో కంట్రోల్ రూం అంద ుబాటులో ఉంచినట్లు చెప్పారు. జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు ఆయిల్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలు అనవసరంగా గ్యాస్ నిల్వ చేసుకోవడం లేదా అపోహలను నమ్మడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశముందని, అందువల్ల అలాంటి చర్యలకు పాల్పడకూడదని జేసీ ఇలక్కియ విజ్ఞప్తి చేశారు. జేసీ వెంట డీఎస్వో పి.వాణి, ఏఎస్వో వి.శ్రీనివాస్, విజయవాడ తూర్పు తహసీల్దార్ ఆర్.రోహిణీదేవి తదితరులు ఉన్నారు.



# శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్ మార్చి 14 మనం న్యూస్:**శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత పరిమికాయల నిర్వాణ కృష్ణ సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

( మొదటి పేజీ తరువాయి.).

# ఉగాదికి టిడ్కో ఇళ్ళకి తోరణం!

- **గృహ ప్రవేశాలకు జక్కంపూడిలో 2,256 ఇళ్లు రెడీ**
- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ,మార్చి,14,మనం బ్యూరో: ఈ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని లబ్ధిదారులు తమ సొంతింటిలోకి సగర్వంగా అడుగుపెట్టేందుకు వీలుగా జక్కంపూడిలో నిర్మించిన 2,256 టిడ్కో ఇళ్లు సిద్ధంగా ఉన్నాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఈ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని ఆయన పేర్కొన్నారు.శనివారం కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ బి.చిన్నోడు తదితరులతో కలిసి జక్కంపూడిలోని టిడ్కో ఇళ్ల ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. నిర్మాణ పనులు పూర్తయిన ఇళ్లలో కల్పించిన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య వ్యవస్థలు, నీటి సరఫరా ఏర్పాట్లు, రహదారులు, పరిసరాల అభివృద్ధి వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతతో పూర్తయిన తీరును గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్కు ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను వివరించారు. ఈ గృహ సముదాయంలో సైట్ ఏలో నివసించే ప్రజలకు తాగునీటి సరఫరా అందించేందుకు 5 లక్షల లీటర్ల ఎలివేటెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయిందని, మిగిలిన సైట్లకు సంబంధించిన 14 లక్షల లీటర్ల ట్యాంకు పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణ కోసం సీవెజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ను కూడా ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్లు వివరించారు. కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలు, విద్యుత్ సదుపాయం, అంతర్గత రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులకు సౌకర్యవంతమైన నివాస వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చడంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పారు. జక్కంపూడిలోని సైట్-ఎలో 23 బ్లాకుల్లో నిర్మించిన 1,104 ఇళ్లు, సైట్-డిలోని 24 బ్లాకుల్లో నిర్మించిన 1,152 ఇళ్లు మొత్తం 2,256 ఇళ్లు లబ్ధిదారులకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ ఇళ్లలో గృహ ప్రవేశాలు నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే మిగిలిన సైట్-బి, సైట్-సి ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.



# జగ్గయ్యపేటలో ఘనంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




- **సామాన్యుల జెండా, ఎజెండా జనసేన పార్టీ**
- **ఎన్టీఆర్జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను**

జగ్గయ్యపేట మార్చి 14 మనం న్యూస్: సామాన్యుల జెండా, ఎజెండా జనసేన పార్టీ అని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గయ్యపేట పట్టణంలో శనివారం ఉత్సాహభరితంగా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ జెండాలతో, నినాదాలతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ ప్రజలను ఆకర్షించింది. అనంతరం జగ్గయ్యపేట బస్ స్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా దిమ్మెను సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం మరియు పారదర్శక రాజకీయాల కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తోందన్నారు. సామాన్యుల జెండా ఎజెండా జనసేన పార్టీయే అని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మున్సిపల్ కౌన్సిలర్ కొలగాని రాము, పార్టీ జిల్లా సంయుక్త



కార్యదర్శి ఈమని కిషోర్, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, జనసేన నాయకులు చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ జనసేన పార్టీ నిజమైన ప్రజల పార్టీ అని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో సామినేని ఉదయభాను సారథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, సోషల్ మీడియా మరియు ఐటీ వింగ్ సభ్యులు, పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# యల్.బి.ర్.సి.ఈ సి.ఎస్.ఈ విభాగం ఆధ్వర్యంలో హాకథాన్




మైలవరం మార్చి 14 మనం న్యూస్: లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లోని సి.ఎస్.ఈ (ఏ ఐ ఏం ఎల్) విభాగం ఆధ్వర్యంలో టెక్సెలతే 1.0 ఒక రోజు హాకథాన్ దిగ్విజయంగ ప్రారంభమై 6 గంటల పాటు నిరంతరాయంగా సాగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి ఇటువంటి హ్యాకతన్ ప్రోగ్రామ్ ఉపయోగపడతాయి అని మరియు విద్యార్థులు పారిశ్రామిక నైపుణ్యానికి తగినట్లుగా తమ నైపుణ్యాన్ని ఇలాంటి కార్యక్రమాల ద్వారా మెరుగుపర్చుకోవాలి అని తెలియజేసారు. కన్వీనర్ హెచ్ ఓ డి ఎస్. జయప్రద మాట్లాడుతూ అపారమైన ప్రతిస్పందన మరియు పాల్గొన్న వారి ఉత్సాహం పట్ల అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అన్ని కళాశాలల నుండి నుంచి అతి తక్కువ సమయంలో విద్యార్థులు రిజిస్టర్ అవ్వడం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొన్నది అని మరియు మొత్తం 50 టీమ్స్ పాల్గొన్నారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ కె. అప్పారావు, లకిరెడ్డి బాలిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టీ లకిరెడ్డి పసంద్ కుమార్ రెడ్డి, సి.ఎస్.ఈ (ఏ ఐ ఏం ఎల్)విభాగ అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా అధ్యాపకులు ఐ.మురళి కృష్ణ మరియు ఎల్. నరేంద్ర వ్యవహరించారు.

# ఎక్సైజ్ ఎస్.ఐ.గా సెలెక్ట్ అయిన ఏ.ఆర్.కానిస్టేబుల్ ను అభినందించిన సీపీ

విజయవాడ సెంట్రల్, మార్చి 14 (మనంన్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 పరీక్షలలో ఎన్టీఆర్ జిల్లా ఏ.ఆర్. కానిస్టేబుల్ ఎక్సైజ్ ఎస్.ఐ.గా సెలెక్ట్ అయిన ఏ.ఆర్.కానిస్టేబుల్ మెరుగుమాల శివ నాగ బ్రహ్మం (2020 బ్యాచ్ -ఏ ఆర్ పిసి 933) ను పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. ఏ.డి.సి.పి. కె.కోటేశ్వర రావు ఆర్.ఐ.వెల్ఫేర్ శ్రీ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మైలవరం మార్చి 14 మనం న్యూస్:స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేనపార్టీ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి మరియు నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ) ముఖ్య అతిథిగా పాల్గొని జనసేన జెండా ఎగురవేసి అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కల గాంధీ మాట్లాడుతూ గతంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొని! నేడు ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉంటూ తనదైన శైలిలో పవన్ కళ్యాణ్ మార్క్ పాలన చేస్తున్నారని కొనియాడారు. కార్యకర్తలంతా కష్టపడి పని చేయాలని గ్రామస్థాయిలో నాయకత్వాన్ని బలపరిచే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ , జనసేనపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, జిల్లా సెక్రెటరీ చింతల లక్ష్మి, వెల్వడం పిఏసిఎస్ చైర్మన్ పురమా సతీష్, కొండపల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ నెంబర్ ఎర్రంశెట్టి నాని, మండల ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్, ఉపాధ్యక్షులు టౌన్ జీ.వి రవితేజ, మండల నాయకులు ఆకుతోట ఈశ్వర్, కూసుమంచి కిరణ్ కుమార్, చంద్రాల మురళీకృష్ణ, పొన్నూరు విజయ్, పసుపులేటి నాగరాజు, పిఏసిఎస్ డైరెక్టర్లు, గ్రామపార్టీ అధ్యక్షులు, జనసైనికులు మరియు వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

- **పప్పుల మిల్లు వద్ద ప్రజలకు ఇబ్బందులు లేకుండా రైల్వే వంతెన నిర్మాణం**
- **విజయవాడ ఎం కేశినేని శివనాథ్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా**



విజయవాడ సెంట్రల్, మార్చి 14 (మనం న్యూస్)ః గత ప్రభుత్వం పట్టించుకోని రైల్వే పెండింగ్ ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తి చేసి చూపుతామని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) , ప్రభుత్వ విప్ , స్థానిక శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. 1వ డివిజన్ మధురానగర్ పప్పుల మిల్లు సెంటర్లోని రైల్వే గేటు ప్రాంతాన్ని రైల్వే, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి ఆర్ యు బి, ఆర్ ఓ బి నిర్మాణ విషయమై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) మాట్లాడుతూ...2019- 24 మధ్యకాలంలో విజయవాడ నగర అభివృద్ధి అటకెక్కిందన్నారు. నాటి పాలకులు దోచుకోవడమే తప్ప అభివృద్ధిపై దృష్టి సారించలేదన్నారు. 2024 ఎన్నికల్లో ఎంపీగా నేను, ఎమ్మెల్యేగా బోండా ఉమామహేశ్వరరావు గెలిచిన తర్వాత సెంట్రల్ నియోజకవర్గంలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించామని ఎంపీ శివనాథ్ తెలిపారు. గుణదలలో ఎల్ సి గేట్ నంబర్ 8, 316 పెండింగ్ ప్రాజెక్టులు మంజూరుకు చర్యలు తీసుకున్నామని, అదేవిధంగా వాంబే కాలనీ - మధురానగర్ మధ్య ఆర్ యు బి మంజూరు చేయించామన్నారు. కొత్త రాజరాజేశ్వరి పేట- పాత రాజరాజేశ్వరి పేట మధ్య రైల్వే వంతెన నిర్మాణం, మధురానగర్ పప్పుల మిల్లు రైల్వే గేటువద్ద ప్రజలెవ్వరికీ ఇబ్బంది లేకుండా ఆర్ యు బి లేదంటే ఆర్ ఓబి నిర్మాణం జరిగేలా చూస్తున్నామన్నారు. అందుకు సాధ్యాసాధ్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు అధికారులతో కలిసి వచ్చినట్లు తెలిపారు. గుణదల ప్రాంత అభివృద్ధిని ఆ ప్రాంతంలో నాయకులని చెప్పుకునే వాళ్ళు పట్టించుకోలేదన్నారు. పేరుకే గొప్పలు చెప్పుకుంటూ గుణదల ప్రాంత అభివృద్ధికి తట్టెడు మట్టి కూడా వేయని కొందరు నాయకులు అక్కడ ఉన్నారన్నారు. ఎమ్మెల్యే బోండా ఉమా సారథ్యంలోనే నియోజకవర్గ పరిధిలోని గుణదల ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. 2029 ఎన్నికలు నాటికి నియోజకవర్గంలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తిచేసేలా చూస్తామని, గత ప్రభుత్వ చేతకానితనాన్ని , కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు చూపిస్తామన్నారు. ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...2024లో ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి సెంట్రల్ నియోజవర్గ అభివృద్ధిపై దృష్టి సారించామన్నారు. ప్రధానంగా గత పాలకులు పట్టించుకోకుండా వదిలేసిన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. 2009లో గుణదల ఆర్ఓబి పనులు నాటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రారంభమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు నాడు అందిన కాడికి దోచుకున్నారన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల దెబ్బకు ఆరఓబి నిర్మాణ కాంట్రాక్టర్ సైతం పారిపోయాడన్నారు. 2014 టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి కాంట్రాక్టర్ కోర్టులో కేసు వేయడంతో గుణదల ఆరఓబి నిర్మాణ విషయాన్ని నాడు పట్టించుకోవడం సాధ్యపడలేదన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ కోర్టుపరమైన ఇబ్బందులు తొలగిపోయినప్పటికీ గుణదల ఆరఓబి నిర్మాణం విషయాన్ని పట్టించుకోలేదన్నారు. 2024లో ఎంపీగా కేశినేని శివనాద్, ఎమ్మెల్యేగా నేను గెలిచిన నాటి నుంచి రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల సమస్యల పరిష్కారం విషయమై పలు దఫాలుగా రైల్వే జీఎం, డిఆరఎం, ఇతర అధికారులను కలిసామన్నారు. ఢిల్లీ స్థాయిలో ఎంపీ కేశినేని చిన్ని పలు దఫాలు రైల్వే మంత్రిని కలిశారన్నారు. గుణదలలో రెండు ప్రాజెక్టులు 316, గేట్ నెంబర్ 8 వద్ద మంజూరు చేసుకోగలిగామని, 316 గుణదల ఆరఓబి నిర్మాణ పనులు లోని 15 రోజుల్లో ప్రారంభం అవుతాయన్నారు. గుణదల ఉలవచారు కంపెనీ వద్ద నిలిచిపోయిన గుణదల ఆరఓబి పనులు పున ప్రారంభిస్తామన్నారు. మధురానగర్ పప్పుల మిల్లు వద్ద స్థానిక ఇళ్ల వాసులకు ఇబ్బంది లేకుండా రైల్వే గేటు వద్ద ఆరఓబి, లేదంటే ఆర్యుబి నిర్మాణం జరిగేలా చూస్తామని గేటు సమీపంలోని కుటుంబాల వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. కార్యక్రమంలో ముందుగా రైల్వే శాఖ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (గతి శక్తి) ఎస్.శ్రీనివాసరావు, నగర పాలక సంస్థ ఈఈ శ్రీనివాసరెడ్డి తదితరులతో పప్పులమిల్లు వద్ద ఆరఓబీ, లేదంటే ఆర్యూబీ నిర్మాణం సాధ్యాసాధ్యాలపై క్షేత్రస్థాయి సమీక్ష చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రైల్వే గేటు వద్ద వంతెన నిర్మాణం జరిగేలా చూడాలని అధికారులను ఎంపీ, ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బొప్పన భవకుమార్, 1వ డివిజన్ టిడిపి అధ్యక్షులు సురేష్ తదితర నాయకులు, రైల్వే, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ కొరత లేదు

- **ఎంపీ కేశినేని**



విజయవాడ తూర్పు మార్చి 14 (మనం న్యూస్)ః ఎన్టీఆర్ జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత లేదని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) స్పష్టం చేశారు. విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.గ్యాస్ సిలిండర్ల విషయంలో వినియోగదారులెవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి గ్యాస్ సిలిండర్లను బ్లాక్ లో విక్రయించాలని చూస్తే చర్యలు తప్పవన్నారు. కొరత పేరుతో ఎవరైనా బ్లాక్ మార్కెట్ లో గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ విషయాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి లేనివిధంగా ఇరాన్ నుంచి స్లూయిజ్ కెనాల్ ద్వారా గ్యాస్ లోడు భారత్ కు వస్తోందన్నారు. దేశంలో గృహ వినియోగానికి ఎక్కడా కూడా గ్యాస్ కొరత తలెత్తదన్నారు. ప్రత్యేకించి ఎన్టీఆర్ జిల్లాలో ఐఓసీ, బీపీసీఎల్ తదితర గ్యాస్ పంపిణీ సంస్థల పనితీరును నిరంతరం పరిశీలిస్తున్నామని, ఆయా సంస్థల్లో ఎన్నెన్ని గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉంటున్నాయో పరిశీలించి ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పంపిణీ చేస్తాం అని స్పష్టం చేశారు. గ్యాస్ కొరత వదంతులను ఎవరూ నమ్మి భయపడవద్దు అన్నారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ లోనూ ఇబ్బందులు లేకుండా చూస్తాం అని ఎంపీ శివనాథ్ తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



- **విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని )**

విజయవాడ తూర్పు, మార్చి 14(మనం న్యూస్)ః విద్యార్థులకు విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందించాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ ( చిన్ని) అన్నారు. నగరంలోని బెంజ్ సర్కిల్ నందు తమ ఆఫ్లైన్ బ్రాంచ్ అయిన విద్యా పీఠ్ నుఆన్లైన్ ఫిజిక్స్ వాలా నూతనంగా ప్రారంభించింది. ఈ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్, స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఫిజిక్స్ వాలా ప్రతినిధులు మహమ్మద్ నజీర్, అమిత్ సింగ్, విద్యా పీట్ ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇప్పటివరకు ఫిజిక్స్ వాలా ఆన్లైన్లో క్లాసులు బోధిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న సంగతి తెలిసిందేనని, మొదటిసారిగా ఆఫ్లైన్ విద్యా విధానంతో నగరంలోని బెంజ్ సర్కిల్ నందు విద్యా పీట్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. దాదాపుగా ఫిజిక్స్ వాలా 250 బ్రాంచ్ లతో విస్తరించి ఉన్న సంగతి తెలిసిందేనని, విజయవాడ విశాఖపట్నం కేంద్రంగా ఆఫ్లైన్ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం ముదవహం అన్నారు. సుధీర ప్రాంత విద్యార్థులకు సైతం ఈ కోచింగ్ సెంటర్ అనువుగా ఉంటుందని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించడానికి ఒక వేదిక అవుతుందని చెప్పుకొచ్చారు.రానున్న కాలంలో ఫిజిక్స్ వాలా విద్యా పీఠ్ విద్యార్థులకు నాణ్యమైన విద్యనుందిస్తూ అంచలంచలుగా అభివృద్ధి చెందాలని ఎంపీ ఆకాంక్షించారు.

# రంజాన్ తోఫాను అందజేసిన సెంట్రల్ ఎమ్మెల్యే




విజయవాడ సెంట్రల్, మార్చి 14 (మనం న్యూస్): శనివారం 64వ డివిజన్ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో కండ్రిక మజీది హబీబీ వెనకవైపు ఉన్న గ్రౌండ్లో డివిజన్ లోని 800 వందలమంది మైనారిటీ కుటుంబాలకుప్రభుత్వ విప్ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు పవిత్ర రంజాన్ సందర్భంగా రంజాన్ తోఫా అందజేశారు.సేమియా కేజీ, జీడిపప్పు 100గ్రాములు,ఖర్జురా 100గ్రాములు, కిస్మిస్ 100గ్రాములు, నెయ్యి 100గ్రాములు, పంచదార కేజీ,బొంబాయి రవ్వ కేజీ,యాలుకలు 20గ్రాములుతో 600రూపాయిల విలువలతో కూడిన సరుకుల కిట్టును అందజేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ.ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో, కఠోర ఉపవాస దీక్షలతో రంజాన్ మాసాన్ని ఆచరిస్తారని, ఈ పవిత్ర మాసంలో అల్లాహ్ను ప్రార్థిస్తూ రాష్ట్రం, దేశం, ప్రపంచం సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటారని.సెంట్రల్ నియోజకవర్గంలో మైనార్టీ సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు .ఈ సందర్భంగా ఇమామ్లు, మౌజన్లకు కూడా జీతాలు అందజేసినట్లు తెలిపారు. అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ ముస్లిం సోదరులకు ముందుగానే ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో :- 64వ డివిజన్ అధ్యక్షులు కాకొల్లు రవికుమార్, సెంట్రల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కె గౌస్ బాషా, కాకొల్లు హర్ష సాయి, ప్రధాన కార్యదర్శి ఎస్ కె బాబు, యూనిట్ ఇన్చార్జి కొమరి రాజేష్, సీనియర్ నాయకులు కంకణాల బాబు, కోరాడ రమణ, పొట్లూరు అప్పలనాయుడు తిరుపతయ్య, నల్లి పోగు కన్నా, అడపా సాయి, హుస్సేన్, పరిమి వెంకట్, ఫర్మీ అజయ్, తోటకూర రమేష్ బాబు, మాకం సుందర్రావు,కూబా మసీద్ కమిటీ సభ్యులు మరియు మజీద్ హబీబి కమిటీ సభ్యులు డివిజన్ మైనార్టీ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# దేవాన్ష్ నూతన వస్త్ర బహుకరణ వేడుక

- **సంప్రదాయబద్ధంగా నారా, నందమూరి కుటుంబాల కలయిక**



హైదరాబాద్,మార్చి,14,(మనం న్యూస్): తాతల మురిపెం... అమ్మమ్మ, నాన్నమ్మల ఆశీస్సులు.. అమ్మానాన్నల ప్రేమ.. మేనమామ ఆత్మీయత..బంధుమిత్రుల ఆశీస్సులతో .. దేవాన్ష్ నూతన వస్త్ర బహుకరణ వేడుక శనివారం హైదరాబాదులో జరిగింది. నారా, నందమూరి కుటుంబాలు సంస్క ృతి-సంప్రదాయాలను గౌరవించడంలో ముందుంటాయి. నారా లోకేష్, బ్రాహ్మణిల ముద్దుల తనయుడు దేవాన్ష్ ధోతీ వేడుకను కుటుంబం మధ్యలో సాధారణంగా, శాస్త్రీయంగా నిర్వహించారు. హైదరాబాద్ నివాసంలో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య సంప్రదాయబద్ధంగా దేవాన్ష్కు నూతన వస్త్రాలు బహుకరించారు. సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందమయ జీవితం సాగాలని ఆకాంక్షిస్తూ దేవాన్ష్ను ఆశీర్వదించారు.



# బీసీలకు 'రక్షణ'తో భరోసా




- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి...
- వెనుకబడిన వర్గాల ధన, మాన, ప్రాణ రక్షణకు ప్రాధాన్యం
- బీసీల గౌరవప్రద జీవనం కూటమి సంకల్పం : మంత్రి సవిత
- బీసీల రక్షణమే కూటమి లక్ష్యం : మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర
- విజయవాడలో బీసీ రక్షణంపై బీసీల మంత్రుల భేటీ
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్


విజయవాడ,మార్చి,14,మనం బ్యూరో : 138 వెనుబడిన తరగతుల కులాల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించేలా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నామని, త్వరలోనే ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. బీసీలను కులం పేరుతో గాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక బహిష్కరణలకు పాల్పడినా గాని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత నేతృత్వంలో శనివారం నిర్వహించిన బీసీ రక్షణ చట్టం భేటీలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు. మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను నెరవేరుస్తున్నామని, ఈ నేపథ్యంలో త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని తెలిపారు. చట్టం రూప కల్పనకు తుది రూపు ఇవ్వడానికే బీసీ మంత్రులతో కీలక భేటీ నిర్వహించామన్నారు. ఇది వరకే రెండు పర్యాయాలు బీసీ మంత్రులు సమావేశమయ్యామన్నారు. ఇప్పటికే బీసీ చట్టం ముసాయిదా కూడా సిద్ధం చేశామన్నారు. 138 కులాలకు చెందిన బీసీలను కులం పేరుతోగాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక, ఆర్థిక బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బీసీల ధన, మాన, ప్రాణాలకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా రూపొందిస్తున్నామన్నారు. 15 రకాల వేధింపులకు శిక్షలు రూపొందిస్తున్నామన్నారు. బీసీ మంత్రుల భేటీ వివరాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. దేశంనే తొలిసారిగా ఏపీలో బీసీ రక్షణ చట్టం అమలు చేయబోతున్నామన్నారు. బీసీ రక్షణ చట్టం డ్రాఫ్ట్ పై బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 జోన్లో ఉన్న బీసీ సంఘాలు, ప్రతినిధుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. , త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలు చేయనున్నామని స్పష్టం చేశారు. బీసీలకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలపాలన్నదే కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు సంకల్పమని మంత్రి సవిత తెలిపారు.

### బీసీల రక్షణమే కూటమి లక్ష్యం : మంత్రులు అచ్చెన్న, కొల్లు రవీంద్ర

అంతకుముందు నిర్వహించిన భేటీలో బీసీ చట్టం రూప కల్పనలో తీసుకున్న జాగ్రత్తలు, నిపుణులు సూచనలు గురించి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. కేంద్ర అడ్వకేట్ జనరల్, జాతీయ బీసీ కమిషన్ సలహాలు సూచనలను కూడా ఏపీ బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టానికి తుదిరూపు ఇచ్చే క్రమంలో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలతోనూ చర్చించాలన్నారు. ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా బీసీ రక్షణ చట్టం రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్, లా జా యింట్ సెక్రటరీ వెంకటేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దొంతిరెడ్డి వేమారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన చిన్ని మల్లవరపు

మంగళగిరి, మార్చి,14,(మనం న్యూస్)ః రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం జాయింట్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా చిన్ని మల్లవరపు గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జీ దొంతిరెడ్డి వేమారెడ్డి ని తాడేపల్లి బైపాస్ రోడ్డు లో గల ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రచార విభాగం జాయింట్ సెక్రటరీగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గతంలో గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి సోషల్ మీడియా విభాగాల్లో యాక్టివ్గా పని చేసిన అనుభవం చిన్ని మల్లవరపుకు ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, 2029లో ప్రజా నాయకుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి తన వంతు కృషి చేస్తానని చిన్ని మల్లవరపు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ₹రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్నపోతుల దుర్గారావు, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులముడి డేవిడ్ రాజు, నియోజకవర్గ మున్సిపల్ విభాగ అధ్యక్షులు చిట్టి మల్లా సుబ్బురావు (సుబ్బు), మంగళగిరి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ విభాగ అధ్యక్షులు చిలకా విక్టర్ ఇమ్మానుయేలు, మంగళగిరి రూరల్ ఉపాధ్యక్షులు మండేపూడి బుజ్జి, మంగళగిరి టౌన్ కార్యదర్శి బట్టు రవి, కాజా గ్రామ ఉపాధ్యక్షులు కుక్కమల్ల శేషు, కాజా గ్రామ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి యస్. గోపి తదితరులు పాల్గొన్నారు.



## అమ్రితసాయిలో ఘనంగా 19వ వార్షికోత్సవ వేడుకలు




కంచికచర్ల,మార్చి 14(మనం న్యూస్ ): మండల పరిధిలోని పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 19 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కే . రామ మోహన రావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహారాష్ట్ర పూణేలోని, డిఫెన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వానస్డ్ టెక్నాలజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బిహెచ్ వి ఎస్ నారాయణ మూర్తి విచ్చేసారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధితో కలిసి రామమోహనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శశిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గెస్ట్ అఫ్ హానర్ గా హైదరాబాద్ డిఆర్ డి ఓ లో సైంటిస్ట్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పి అనిల్ కుమార్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భం గా ముఖ్య అతిధి డాక్టర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని మంచి ఎంటర్ ప్రెన్యూర్ గా అభివృద్ధి చెందాలని తద్వారా దేశ పురోగతిలో యువత భాగం కావాలని కోరారు. హాండ్స్ - ఆన్ పద్ధతి లో ప్రతీ అంశాన్ని ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని తెలిపారు. ప్రపంచం లో టెక్నాలజీ అతున్నత స్థాయిలో డెవలప్ అవుతుందని, ముఖ్యం గా ఈవీ టెక్నాలజీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఇన్నోవేటివ్ సిస్టమ్స్ పై మంచి పట్టు సాధిస్తే భవిష్యత్ లో అత్యున్నత స్థాయి చేరుకోవచ్చునని తెలిపారు. సెక్రటరీ మరియు కరస్పాండెంట్ రామమోహన రావు మాట్లాడుతూ,విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకు అమ్రిత సాయి సరైన వేదిక అని , గవర్నమెంట్ అఫ్ ఇండియా స్వయం ప్రోగ్రామ్స్, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ తో విద్యార్థులు జాబ్ ఓరియెంటెడ్ స్కిల్స్ మరియు కళాశాలలో ఉన్న అధునాతన ప్రయోగశాలల ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిచుకోవాలని తద్వారా విజయం సాధించవచ్చునని తెలియచేసారు. మొదటి సంవత్సరం నుండే కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం ద్వారా లింగ్వ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ద్వారా మంచి శిక్షణ ఇస్తున్నామని , ఈ 2025-26 విద్యా సంవత్సరం లో 20 కంపెనీలలో 414 మంది ఉద్యోగాలు సాదించటంతోపాటు రూ.8 లక్షల అత్యధిక వార్షిక వేతనంతో సత్తా చాటారని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం.శశిధర్ మాట్లాడుతూ ,2025-26 విద్యా సంవత్సరం లో కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ , అకడమిక్, అడ్వానస్డ్ లాబ్స్, సెంట్రల్ జోన్, యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలలో నిర్వహించిన వివిధ టెక్నికల్ మరియు క్రీడా విభాగాలలో సాధించిన విజయాల గురించి మరియు ఫాకల్టీ సాధించిన పేటెంట్స్ మరియు ప్రచురించిన పబ్లికేషన్స్ తదితర అంశాలతో కూడిన సమగ్ర విద్యా సంవత్సర నివేదికను అందరికి తెలియచేసారు. 2025-26 విద్యా సంవత్సరం లో అకడమిక్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాలిటెక్నిక్, బి.టెక్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్, థర్డ్ ఇయర్ , ఫోర్త్ ఇయర్స్ లో సెమిస్టర్ లో బ్రాంచ్ టాపర్స్ కు ప్రశంసాపత్రాలు మరియు మొమెంటో లు అంద చేసారు.ఈ సందర్భంగా విద్యార్థులు కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# ఇఫ్తార్ విందు వేదిక మార్పు

- ఏ-ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో పవిత్ర రంజాన్ ఇఫ్తార్ విందు
- కార్యక్రమ నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,మార్చి, 14,(మనం ప్రతినిధి):** ఈ నెల 16వ తేదీన పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ విందు కార్యక్రమం గతంలో నిర్ణయించిన విధంగా విజయవాడలోని ఏ1-కన్వెన్షన్ సెంటర్లో కాకుండా ఏ-ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఇఫ్తార్ విందు కార్యక్రమానికి సంబంధించిన వేదిక మార్పు చేయడం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఇఫ్తార్ విందు లో పాల్గొనే మత పెద్దలు, ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు వేదిక మార్పును గమనించి ఏ ప్లస్ కన్వెన్షన్ కు హాజరు కావాలని ఆయన కోరారు.ఇందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన శనివారం కలెక్టరేట్లో సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇఫ్తార్ విందుకు రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, వివిధ వర్గాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరు కానున్నారని ఈ నేపథ్యంలో కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.కార్యక్రమ వేదిక వద్ద పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, శుద్ధమైన తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, అతిథులు కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అతిథులు సౌకర్యవంతంగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తిచేయాలని తెలిపారు. ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసం నేపథ్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ సీఈవో యాకూబ్ భాషా, విజయవాడ ఆర్డీవో టి.వి.సతీష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, ప్రోటోకాల్ డైరెక్టర్ టి.మోహన్రావు, వక్ఫ్ బోర్డు అధికారులు ఆదం షఫీ, మస్తాన్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**ఇబ్రహీంపట్నం, మార్చి 14, (మనం న్యూస్ ):** కొండపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం సాయంత్రం పాల్గొన్నారు. మత సామర స్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఆయన అన్నారు. శుభప్రదమైన రంజాన్ పవిత్ర మాసంలో ఇస్లాం విధిగా వేకువజామునకు ముందే ఉపవాస దీక్ష చేపడతారు. ప్రవక్త మొహమ్మద్ ఆచరణను పాటించి నియమ నిబద్ధతగా అల్లాహ్ ను ఆరాధించి దీక్షను విరమించే సమయమే ఇఫ్తార్ సమయం. రోజా సమయానికి అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం నాటి ఉపవాస దీక్షను విరమింప చేశారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. వారితో కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి విగ్రహావిష్కరణకు పకడ్బందీ ఏర్పాట్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- తూళ్లూరు అమరజీవి స్మృతివనంలో మంత్రి పర్యటన
- 58 అడుగుల పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాట్ల పరిశీలన
- ఈ నెల 16న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా విగ్రహావిష్కరణ
- భారీగా తరలొస్తున్న జనాలు
- ఏర్పాట్లలో అలసత్వం చూపొద్దు
- మంత్రి సవిత ఆదేశం



**తుళ్లూరు/అమరావతి,మార్చి, 14,మనం ప్రతినిధి:** అమరజీవి పొట్టి శ్రీరాముల ప్రాణ త్యాగం వృధా కానివ్వబోమని, ఆంధ్రజాతి కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న లక్ష్యంతోనే పొట్టి శ్రీరాముల స్మతివనం ఏర్పాటుచేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత తెలిపారు. పొట్టి శ్రీరాముల 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల అమరజీవి కాంస్య విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరు లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మ ృతి వనంలో ఏర్పాటు చేస్తున్న పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాటు పనులను మంత్రి సవిత శనివారం పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు పనులు ఎంతవరకూ వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నానికే విగ్రహాన్ని సిద్ధం చేయాలని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులకు సూచించారు. అనంతరం స్మ ృతివనం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభ స్థలి ఏర్పాట్లను కూడా పరిశీలించారు. పొట్టి శ్రీరాముల విగ్రహావిష్కరణకు ప్రజలు భారీ ఎత్తున తరలి రానున్నారని, ఏర్పాట్లలో అలసత్వం చూపొద్దని దిశా నిర్దేశం చేశారు. ఎవ్వరికీ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సవిత స్పష్టంచేశారు. సాధారణ, వీఐపీ గ్యాలరీల ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ, రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మ ృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్ నామకరణంతో 58 అడుగుల ఎత్తు మేర ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అమరజీవి 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గారి ఆశయాలను, త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా స్మ ృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఈ నెల 16వ తేదీన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు పాల్గొనబోతున్నారన్నారు. బీసీ ఆత్మ గౌరవం నిలిపేలా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### రూ.3 లక్షల విరాళాలు

తుళ్లూరులో ఏర్పాటు చేస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహ ఏర్పాటుకు ముగ్గురు ఆర్యవైశ్య సామాజి వర్గీయులు రూ.లక్ష చొప్పున రూ.3 లక్షలను మంత్రి సవితకు అందజేశారు. విరాళాలు అందజేసని కొత్తూరు గంగాధర్, నాగుబండి ప్రకాశ్ రావు, కె.వెంకటేశ్వరరావును మంత్రి సవిత అభినందించారు. అనంతరం శ్రీమద్భగవద్గీత హ్యాండ్ బుక్ ను మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

**ఇబ్రహీంపట్నం, మార్చి 14, (మనం న్యూస్):** కొండపల్లి పట్టణం బ్యాంకు సెంటర్ లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ) హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కల గాంధీ మాట్లాడుతూ నాడు పవన్ కళ్యాణ్ ప్రజల కోసం జనసేన పార్టీని ఏర్పాటు చేశారని, నాటినుండి ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ జనసేన అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వంలో ఉండి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న పార్టీ జనసేన అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెరుకుమల్లి రాధిక, కో - ఆప్షన్ సభ్యుడు యర్రంశెట్టి నాని, ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొళియశెట్టి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీ కుమారి, నాయకులు అశోక్, శివ, హరీష్ సాయి, రమ, అనిత, రమేష్, రేవంత్, గోపి, హేమంత్, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## విజిలెన్స్ ఏవో పోస్టు కోసం పైరవీలు

### లక్షల్లో పలుకుతున్న ధరలు

**గుంటూరు మార్చి 14:** గుంటూరులోని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో వ్యవసాయ అధికారి (ఏఓ) పోస్టు కోసం పెద్ద ఎత్తున పైరవీలు జరుగుతున్నాయన్న ప్రచారం వ్యవసాయ శాఖ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకే పోస్టు కోసం దాదాపు పదిమంది వరకు పోటీ పడుతున్నారని, ఈ పోస్టు కోసం రూ.25 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు రూ.25 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని చెబుతుండగా, మరో వ్యక్తి రూ.50 లక్షల వరకు ఇవ్వడానికి సిద్ధమని వేలం పాట పాడుతున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ పోస్టుకు ఇంత భారీగా డిమాండ్ ఎందుకు ఉందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక కొంతమంది వ్యక్తులు రాజకీయ పరిచయాలను ఉపయోగించుకుంటూ అధికార పార్టీ నాయకుల వద్దకు వెళ్లి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తను, కాబట్టి ఈ పోస్టును మా వ్యక్తికి ఇవ్వాలి అంటూ ఒత్తిళ్లు తీసుకువస్తున్నారని కూడా శాఖ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అధికారులు ఎలాంటి మార్గాలు అనుసరిస్తారన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# ప్రధాన మంత్రీ వినియోగదారుడే...

**హక్కుల పరిరక్షణకు దారేదీ?**

**- నేడు అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం**

ఈ స్వేచ్ఛా విఫణిలో... దేశ ప్రధాని మొదలుకొని, సామాన్యుడు వరకు... ప్రతి ఒక్కరూ వినియోగదారులే. ఉదయం నిద్ర లేస్తే, మనం వినియోగించే ప్రతిదీ... మనం డబ్బు పెట్టి కొనేదే. అలా కొనే వస్తువు నాణ్యత, మోసాలు లేకుండా చూడటం... ప్రభుత్వం బాధ్యత. ఈ మోసాల నుంచి విముక్తి కలిగిస్తూ, వినియోగదారులను చైతన్య పరచడం స్వచ్ఛంద సంస్థల కిం కర్తవ్యం. నేడు అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా మనం న్యూస్ ప్రత్యేక కథనం.

నేడు మార్చి 15. ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మార్కెట్ వ్యవస్థలో వినియోగదారుడి ప్రాధాన్యంను గుర్తు చేసే ఈ రోజు, హక్కులు మాత్రమే కాక బాధ్యతల గురించీ మనకు ఆలోచన కలిగిస్తుంది. ఆహారం కొనడం నుంచి విద్య, వైద్యం, రవాణా, డిజిటల్ సేవల వరకు ప్రతి రంగంలో మనం వినియోగదారులుగానే ఉంటాం. మన వినియోగదారుల హక్కుల పరిరక్షణ అనేది సమాజ, ఆర్థిక, ఆరోగ్యానికి నేరుగా సంబంధించిన అంశం. ఇలాంటి వినియోగదారుల ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ లో పలు సంస్థలు కృషి చేస్తున్నాయి. అయితే, ముఖ్యంగా నవ్యాంధ్రలో కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఇఖ్కఊ) కింది స్థాయి నుంచి వినియోగదారులను చైతన్యపరుస్తోంది.

కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఇఖ్కఊ) ని ఏపీలో 2016లో వినియోగదారుల చట్టం 1986, 2019 పరిరక్షణకు స్థాపించారు. ఈ సంస్థ రాష్ట్రంలో వినియోగదారుల సమస్యల్ని పరిష్కరిస్తూ, వారిలో చైతన్యానికి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. భారతదేశంలో వినియోగదారుల రక్షణ కోసం ఇ్ౌటఘ్ఘుట ్టప్బ్చిజ్ౌ అచ్టి 2019 అమలులో ఉంది. ఈ చట్టం వినియోగదారులకు నాసిరకం వస్తువులు, సేవలలో లోపాలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు, అధిక ధరలు వంటి సమస్యలపై న్యాయం కోరే అవకాశం కల్పించింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో వినియోగదారుల కమిషన్లు ఏర్పాటు చేయడం ద్వారా త్వరితగతిన పరిష్కారం అందించే ప్రయత్నం జరుగుతోంది.

అంతేకాకుండా ఈ-కామర్స్ రంగం పెరుగుతున్న నేపథ్యంలో ఆన్లైన్ వ్యాపారాలపై కూడా చట్టపరమైన నియంత్రణలు పెరిగాయి. అయితే చట్టాలు ఉన్నప్పటికీ వినియోగదారుల సమస్యలు పూర్తిగా తగ్గాయని చెప్పలేం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో నకిలీ ఉత్పత్తులు, తప్పుడు ఆఫర్లు, బిల్లులు ఇవ్వకుండా వ్యాపారం చేయడం, సేవలలో నిర్లక్ష్యం వంటి సమస్యలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. డిజిటల్ యుగంలో ఆన్లైన్ షాపింగ్, డిజిటల్ చెల్లింపులు విస్తరించడంతో మోసాలకు కూడా కొత్త మార్గాలు ఏర్పడ్డాయి. సోషల్ మీడియా ప్రకటనలు, ఫేక్ వెబ్సైట్లు, ఆకర్షణీయ ఆఫర్ల పేరుతో వినియోగదారులను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ఇందులో మరో ముఖ్యమైన సమస్య అవగాహన లోపం. రాష్ట్రంలో వినియోగదారుల ఫోరంలు ఉన్నప్పటికీ చాలామంది ప్రజలకు వాటి గురించి సరైన సమాచారం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే వినియోగదారుల హక్కులపై అవగాహన మరింత తక్కువగా ఉంది. చిన్న సమస్యలైనా ఫిర్యాదు చేయడం ద్వారా పరిష్కారం పొందవచ్చని తెలియక చాలామంది నష్టాన్ని భరించాల్సి వస్తోంది.

ఈ పరిస్థితుల్లో వినియోగదారుల అవగాహన పెంపు అత్యంత అవసరం. పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సభలు, మీడియా వేదికల ద్వారా వినియోగదారుల హక్కులపై విస్తృత ప్రచారం జరగాలి. వస్తువులు కొనుగోలు చేసే సమయంలో బిల్లు తీసుకోవడం, నాణ్యత గుర్తులు పరిశీలించడం, ఆన్లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు పాటించడం వంటి విషయాల్లో ప్రజలకు మార్గదర్శనం అవసరం.

ఈ దిశగా వినియోగదారులకు సులభంగా సమాచారం, సహాయం అందించేందుకు ఇ్ౌటఘ్ఘుటటౌటజజ్ఞీ వంటి వేదికలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ వెబ్సైట్ ద్వారా వినియోగదారుల సమస్యలను నమోదు చేయడం, చట్టపరమైన మార్గదర్శకాలు ఇవ్వడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవలు అందిస్తున్నాయి. డిజిటల్ యుగంలో ఇలాంటి వేదికలు వినియోగదారుల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనాలుగా మారుతున్నాయి. వినియోగదారుడి విశ్వాసమే మార్కెట్కు అసలు బలం. వినియోగదారుడి హక్కులు రక్షితంగా ఉన్నప్పుడే వ్యాపార వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి వినియోగదారుడే రాజు అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఆచరణలోనూ ప్రతిఫలించాలి. అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం మనకు అదే బాధ్యతను గుర్తు చేస్తోంది. వినియోగదారుడు చైతన్యవంతుడైతేనే మార్కెట్ వ్యవస్థ నిజమైన అర్థంలో సమానత్వాన్ని సాధించగలదు. దీనికోసం కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఇఖ్కఊ)లో సభ్యుడిగా చేరి, వినియోగదారుడిగా సేవల్నిపొందవచ్చు.

(పి.మీరాహుస్సేన్ ఖాన్)
మనం ప్రత్యేక ప్రతినిధి, అమరావతి

# పోరంకి బాష్యం బ్లూమ్స్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు






- విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవర్చుకోవాలి
- డిసిపి సరిత

(విజయవాడ,మార్చి,14,మనం న్యూస్)ః విద్యార్థులు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ,ఉన్నత చదువులపై కచ్చితమైన అవగాహన,పెద్దల పట్ల గౌరవం అనేక అంశాలు తల్లిదండ్రులు నేర్పమచాలని డిసిపి సరిత అన్నారు.పోరంకిలోని బాష్యం బ్లూమ్స్ 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కె.జి.వి.సరిత ఐపియస్ పాల్గోని,బాష్యం ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ రామకృష్ణ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేశారు.ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ విద్యార్ధులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని,విద్యార్థి నుండే ఒక లక్ష్యాన్ని గర్తుంచుకోవాలని సూచించారు, వేడుకల్లో విద్యార్దులు చేసిన నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో బాష్య సంస్థల వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రాం,బాష్యం సంస్థల చీఫ్ ఎడ్వైజర్ మైకెల్ రాజ్,డాక్టర్ తరణం ,పిన్సిపల్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





